# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 214 | హైదరాబాద్ | ఆదివారం | 17- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబర్ 16(ప్రజాక్షేత్రం:**

ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ మిగతా 2లో..

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై
# ఈడీ కొరడా

- అమిత్ షా, నడ్డా, ఖర్గేలకు ఈసీ నోటీసులు




**న్యూఢిల్లీ, నవంబర్ 16(ప్రజాక్షేత్రం:**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది. నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ొ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో మిగతా 2లో..

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు





**హైదరాబాద్, నవంబర్ 16(ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధిం చి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మిగతా 2లో...

# గద్దర్ కూతురికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పదవి

**హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**






తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి.వి.వెన్నెల (గద్దర్ కూతురు)ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు యువజన పురోగతి, పర్యాటన, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, వర్క్ షాపులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రచారం చేయిస్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గతంలో చైర్మన్‌గా అప్పటి మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను నియమించింది. ఇక 2023 సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గద్దర్ కూతురు వెన్నెల ఓటమి పాలైన విషయం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెకు చైర్ పర్సన్‌గా కీలక బాధ్యతలు ఇచ్చారు.

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు మరింత ఆలస్యం!

- బీసీ రిజర్వేషన్ల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కీలక వ్యాఖ్యలు




## శంషాబాద్ విమానాశ్రయంలో
# విమానానికి బాంబు బెదిరింపు




## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే
# నట్టేట ముంచుతున్న రేవంత్

- అనేక కొర్రీలతో బోనస్‌కు డుమ్మా
- జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, నవంబర్ 16 ప్రజాక్షేత్రం:**

అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను



నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. మిగతా 2లో..

# ట్రంప్‌ని చంపడానికి ప్రయత్నించం

- అమెరికాకు ఇరాన్ రాయబారి హామీ

**న్యూఢిల్లీ, నవంబర్ 16(ప్రజాక్షేత్రం:**

అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ని చంపే ప్రయత్నం చేయబోమని ఇరాన్ గత నెలలో అమెరికాకు తెలియజేసినట్లు తెలుస్తోంది. అమెరికా అధికారులు ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌తో పంచుకన్నారు. అక్టోబర్ 14న ఇరాన్ ఈ మేరకు అమెరికకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్‌కి వ్యతిరేకంగా ఏదైనా బెదిరింపులు యూఎస్ జాతీయ భద్రతకు సంబంధించిన అత్యున్నత ఆందోళన అని బైడెన్ ప్రభుత్వం ఇరాన్‌కి స్పష్టం చేసిందని, అలాంటి మిగతా 2లో...



# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

- కాల్పుల్లో మరణించిన నక్సలైట్లు..?
- ఇంకా ధృవీకరించని పోలీసు వర్గాలు

**ఛత్తీస్‌గఢ్, నవంబర్ 16 ప్రజాక్షేత్రం:**

ఛత్తీస్‌గఢ్ కంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని మాద్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కాల్పులు మిగతా 2లో..




# ఇప్పుడు సర్పంచ్ పదవికి యమ క్రేజ్..

## - సర్పంచ్ పదవి పై యువత ఉత్సాహం

**రేవల్లి నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే పోటీల్లో ఉండాలని అటు యువత ఇటు పలు పార్టీల రాజకీయ నాయకులు ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలు పెట్టారు. గతంలో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా ఈసారి యువత రాజకీయాల్లోకి రావడానికి అదేవిధంగా సర్పంచ్ పదవిపై పోటీ చేసేందుకు ఎక్కువ మక్కువ చెపుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అటు రూలింగ్ లో ఇది ప్రతిపక్షంలో ఎక్కువగా కనిపిస్తున్నది. యువ లీడర్లే గ్రామాలలో ఇప్పటికే రాజకీయ నాయకులు లోలోపల ప్రచారాలు చేపట్టారు అనే ఊహాగణాలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు గ్రామాలలోని రచ్చబండ అదేవిధంగా చౌరస్తాలలోని ప్రధాన కూడలిలో ఉన్న పెద్ద మనుషులతో ఎం పెద్దయ్య, ఏం పెద్దమ్మ బాగున్నారా ఈసారి సర్పంచ్ కి నిలబడదామని అనుకుంటున్నాను, ఒకసారి కలిసి వెళ్లిపోదామని వచ్చాను, అని మాట ముచ్చట కలుపుతున్నారు. రాజకీయ నాయకులు ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి ఎక్కువ సన్నాహాలు చేస్తున్నారు. అటు కాంగ్రెస్ రాజకీయ నాయకులు అధికారంలో ఉన్న అభివృద్ధి చేస్తున్నాం కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమే గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారు కాదు కాదు ఆరు గ్యారెంటీ ల వల్ల ప్రజలు పూర్తిగా మోసపోయారని ఈసారి బీఆర్ఎస్ పార్టీకె పట్టం కడతారని రాబోయేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా గ్రామాల్లోని కుల సంఘాల నాయకులతో గతంలో రాజకీయ అనుభవాలున్న పెద్ద మనుషులతో మంతనాలు చేస్తున్నారు. రాజకీయ నాయకులు అదేవిధంగా ఈసారి కచ్చితంగా బరిలో ఉంటాను అని బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. కొందరు నాయకులు గ్రామాలలోని స్థానిక వాట్సప్ గ్రూపులలో ఈసారి మా ఫలానా వ్యక్తి సర్పంచికి గెలుపు పక్క లే లేదు మా ఫలానా వ్యక్తి పక్క అనే విధంగా వాట్సాప్ గ్రూప్ చర్చ వేదికగా మారింది. ఏది ఏమైనా అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్ల కన్నా స్థానిక సంస్థల ఎలక్షన్లు కోసం ప్రజలు ఎదురుచూపులు అంతా ఇంతా కాదు ఇది ఇలా ఉంటే కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలలో పెద్దగా కనిపించడం లేదు. అప్పుడప్పుడు కనిపిస్తున్నా కూడా ప్రజల్ని సరిగా పట్టించుకోవడం లేదని ఊహాగానాలు ఉన్నాయి. ఎక్కడ సభలు పెడతారు ఎక్కడ సమావేశాలు చెబుతారు వారికి తెలియదని కొందరు బీజేపీ శ్రేణులు అంటున్నారు. మీరు ఇలా ఉంటే మిగతా కొన్ని పార్టీలు వారు వారి సిద్ధాంతాల కోసం బాగానే పనిచేస్తున్నాయని కొందరు అభిప్రాయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారు వేచి చూడాల్సి ఉంది.

**ఈసారి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు : రేవల్లి మాజీ జడ్పీటీసీ బోర్ల భీమయ్య**




ప్రజలలో నమ్మకం లేకనే స్థానిక సంస్థల ఎలక్షన్లు వాయిదా పెట్టారు. అలాగే ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని ఈసారి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. అదేవిధంగా కుటుంబ సమగ్ర సర్వే పేరుతో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు కావున ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాటు చేస్తే కచ్చితంగా కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా స్థానిక ఎలక్షన్లు లేక గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా మర్చిపోయారని ఆయన అన్నారు.

**కులగణన పై చర్చలు జరుగుతున్నాయి : బంగారు శ్రీనివాస్, రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్**

కచ్చితంగా జనవరిలో స్థానిక ఎలక్షన్లు ఉంటాయని దీనికి తోడు కులగణన పై చర్చలు జరుగుతున్నాయి. కావున ఎన్ని రోజులు వాయిదా పడాల్సి వచ్చింది అటుపత్పక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎవరు నమ్మదని స్థానిక ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

మెదటిపేజీ తరువాయి

ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %ుఖూాజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16 ప్రజాక్షేత్రం:**

శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమా నాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

మెదటిపేజీ తరువాయి

సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కొర్రీల పేరుతో దుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, వరిధాన్యం క్వింటా లు కు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేది కగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెద్దె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

# ట్రంప్‌ని చంపడానికి ప్రయత్నించం

మెదటిపేజీ తరువాయి

ఏ చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని యూఎస్ అధికారులు తెలిపారు. 2020లో డ్రోన్ దాడికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా ట్రంప్ నేరం చేశారని ఇరాన్ ఆరోపిస్తోంది. ట్రంప్ హయాంలో ఇరాన్ అత్యంత శక్తివంతమైన మిలిటరీ కమాండర్ జనరల్ ఖాసిమ్ సులేమాని చంపబడ్డాడు. అయితే, ఇరాన్ మాత్రం ట్రంప్‌ని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తమకు లేదని చెప్పినట్లు తెలుస్తోంది. బదులుగా ఇరాన్ చట్టపరమైన మార్గాల ద్వారా సులేమానీ హత్యకు న్యాయం కోరుతున్నట్లు పేర్కొంది.అంతకుముందు, అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డొనాల్డ్ ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర పన్నుతోందని అమెరికన్ అధికారులు హెచ్చరించారు. అయితే, ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ వాదనల్ని ఖండించింది. ఇదిలా ఉంటే, ఇటీవల ట్రంప్ సన్నిహితుడు ఎలాన్ మస్క్ ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అయిన అమీర్ సయీద్‌తో రహస్యంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా ఈ భేటీని పరిగణిస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు

మెదటిపేజీ తరువాయి

జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు ధృవీకరించా రు. ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది నక్సలైట్లు మరణించినట్లు తెలుస్తుం ది. కానీ ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఎదురు కాల్పుల్లో పలువురు నక్సలైట్‌లు మరణించారని, ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మరణించారు. ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు.

# బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

మెదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్ల నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

మెదటిపేజీ తరువాయి

నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభే దాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జారండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# పత్రికా స్వేచ్ఛను కాపాడడం అందరి బాధ్యత : శంకర్‌పల్లి జర్నలిస్టులు



**శంకర్ పల్లి నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

పత్రికా స్వేచ్ఛను కాపాడడం అందరి బాధ్యత అని శంకర్‌పల్లి జర్నలిస్టులు అన్నారు. మున్సిపల్ పరిధిలో జర్నలిస్టులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ నవంబర్ 16న జాతీయ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రోజు నుంచి జాతీయ పత్రికా దినోత్సవం పరిగణిస్తున్నామని చెప్పారు. మండల, మున్సిపల్ పరిధిలోని జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో పత్రిక అంతర్భాగమన్నారు. దేశంలో పత్రిక స్వేచ్ఛ మనుగడకు ఆటంకం కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఓయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులైన ప్రొఫెసర్ కాశీంకు శుభాకాంక్షలు తెలిపినా ఎం ఎస్ ఎఫ్ నాయకులు

**హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

ఉస్మానియా యూనివర్సిటీ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమితులైన ప్రొఫెసర్ సి.కాశీంని వారి ఆఫీసులో కలిసి పూలబొకే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎస్ఎఫ్ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటంలో మొదటి నుండి ప్రధాన వక్తగా,మేధావిగా భాగస్వామ్యమై మాదిగ మరియు ఉప కులాల విద్యార్థులు యువకులు ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, తెలంగాణ నాయి బ్రాహ్మణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల రవికుమార్, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు యడవెల్లి అజయ్ మాదిగ, వంశీ మాదిగ, ఓయూ



నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్ మాదిగ, కూర్పాటి ఆంజనేయులు మాదిగ ,ఎర్రుల విజయ్ మాదిగ, సంపంగి నాగరాజు మాదిగ,సురేష్ మాదిగ,నవీన్ మాదిగ,శ్రీను,వెంకట్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

**జగిత్యాల కలెక్టరేట్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

మాకు ఈ ప్రిన్సిపాల్ మేడం వద్దు అంటూ జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థినులు నిరసనకు దిగారు. శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో గేట్ లోపల నుండి పరిగెత్తుకుంటూ బయటకు వచ్చిన విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపాల్ మేడంని ట్రాన్స్?ఫర్? చేయాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో ఏ ఒక్క సమస్యను ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని అన్నారు. అంతే కాకుండా తమ తల్లిదండ్రులతో సరిగా మాట్లాడనివ్వదని, అడిగిన వారితో అసభ్య పదజాలంతో దురుసుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. హాస్టల్ కి ఆలస్యంగా వచ్చిన వారి నుండి వందల్లో ఫైన్లు వసూలు చేస్తూ అడిగితే పాఠశాల డెవలప్మెంట్ కి ఖర్చు చేస్తామని చెబుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి తమకు వచ్చిన కాస్మోటిక్ చార్జీలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. స్కూల్ లోని సమస్యలు టీచర్ల పరిధిలో ఉంటే వాటిని పరిష్కరించాలి కానీ పట్టించుకోవడం లేదన్నారు.వర్షాకాలం లోనికి నీళ్లు వచ్చి



లగేజీలు తడుస్తున్నాయని, పడుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పినా వినలేదని, తన రూమ్ లో మాత్రం బెంచీలు వేసుకొని నిద్రపోతదని వివరించారు. మరోవైపు హాస్టల్ లో పనిచేసే సిబ్బందితో సైతం దురుసుగా ప్రవర్తిస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ ని వెంటనే ట్రాన్స్?ఫర్? చేయాలని డిమాండ్? చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న టీచర్లు వచ్చి పిల్లలకు సర్దిచెప్పడంతో తిరిగి హాస్టల్ కు వెళ్లారు. విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఎంజేపీ గురుకులాల కన్వీనర్ సుస్మిత హుటాహుటిన పాఠశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు మరింత ఆలస్యం!

**హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 3 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి బీసీ రిజర్వేషన్ పై ప్రజాభిప్రాయాలు, అర్జీలు స్వీకరించామని, జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని చెప్పారు. అయితే నివేదిక ఇచ్చేందుకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఇవాళ ఓ టీవీ చానల్‌తో మాట్లాడిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు. కాగా, హైకోర్టు తీర్పును అనుగుణంగా ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. నెల రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే, నివేదిక ఇచ్చేందుకు కమిషన్ ప్రభుత్వాన్ని కోరితే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ డిసెంబర్‌లోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని వచ్చే సంక్రాంతి నాటికి అన్ని గ్రామాల్లోకి కొత్త సర్పంచులు వస్తారని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. అయితే రిజర్వేషన్ల పెంపు కోసం ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ గడువు పెంపు ప్రతిపాదనను తెరమీదకు వస్తుండటంతో ప్రభుత్వం భావిస్తున్నట్లుగా సర్పంచ్‌ల ఎన్నికలు సంక్రాంతిలోపే పూర్తవుతాయా లేక మరికొంత కాలం ఎదురు చూపులు తప్పవా అనే చర్చ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

## అభివృద్ధికి నోచుకోని వెంకటాపూర్ తండా

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- కన్నెత్తి చూడని వార్డు కౌన్సిలర్








**వికారాబాద్ నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తాండ 6వ వార్డు లోని ఒక సంవత్సర నుండి భగీరథ మంచి నీళ్ళు రాకపోవడం లేదు రెండు వీధుల్లో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది. పడుతున్నారు మరుగుదొడ్ల వాసన కంపు భరించలేక రోగాలు వచ్చి హాస్పిటల్ పాలయ్యారు. డ్రైనేజ్ మాన్యువల్స్ ఓపెన్ చేసి ఉన్నాయి రాకపోకలకు తీరా అంతరాయం కలుగుతుంది. ఎంత చెప్పినా లబోదిబో మొత్తుకున్న మున్సిపల్ అధికారులకు వాడు కౌన్సిలర్ కు చెప్పిన దున్నపోతు మీద వర్షం పడ్డట్టు మాదిరిగా వివరిస్తున్నారు. బాగు చేయమని ప్రశ్నించగా మున్సిపల్ అధికారులు వెంకటాపూర్ తండా 6వ వార్డ్ కౌన్సిలర్ ప్రశ్నించే వ్యక్తులపై బెదిరింపులకు గురి చేస్తున్నారు. పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వెంకటాపూర్ తండా కి ఒకసారి వచ్చి ప్రజల సమస్య తెలుసుకోండి రోడ్లు విధి లైట్ డైనేజి సమస్య వలన వెంకటాపూర్ తాండ పరిస్థితి ఇబ్బందులు పడుతున్నారు ఇకనుంచి నైనా అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామానికి పర్యటించి ప్రజా సమస్య తీర్చాలని డిమాండ్ చేస్తున్నాను.. వెంకటపూడు తండా శ్రీనివాస్ నాయక్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులు ఏకతాటిపై ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలి

- సంగారెడ్డి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జావిద్ అలీ




**సంగారెడ్డి నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ జయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జావీద్ అలీ హాజరై సభను నిర్వహించారు. ఆయన ఉద్యోగుల సమస్యలపై తన దృష్టిని సారించి, సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు తమ తమ సమస్యలను వివరించారు.ఉద్యోగుల విన్నపాలను ఆలకించిన జావీద్ అలీ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చి, "సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ఐక్యతగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని అందరూ కలిసి పనిచేసినప్పుడే సమస్యల పరిష్కారానికి గట్టి భరోసా ఉంటుంది" అని పేర్కొన్నారు.సమావేశంలో ఉద్యోగుల సమస్యలైన పదోన్నతులు, పదవీవిరమణ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరిగింది. ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని నేతలు కోరారు. ఈ సమావేశంలో టిఎన్జీవో కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకాంత్, పట్టణ అధ్యక్ష కార్యదర్శు లు వెంకటేశం, యాదవ్ రెడ్డి, ఇంటర్మీడియట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఆరిఫ్, సందీప్, ప్రవీణ్ నాయక్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్‌కు శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమి అనుబంధ సంస్థ విశాఖరత్న కళా పరిషత్ 'జాతీయ తెలుగు వెలుగు రత్న' అవార్డు




**విశాఖపట్నం, నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావు శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమి అనుబంధ సంస్థ విశాఖరత్న కళా పరిషత్ చే 'జాతీయ తెలుగు వెలుగు రత్న' అవార్డు అందుకున్నారు.ద్వారకానగర్ పౌర గ్రంథాలయం ఏసీ ఆడిటోరియంలో "దీపావళి వెలుగులు కార్తీక మాసం జిలుగులు" శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమ అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు 'జాతీయ తెలుగు వెలుగు రత్న' అవార్డులు ప్రధానం చేశారు. అందులో భాగంగా హేమసుందర్ కు 'జాతీయ తెలుగు వెలుగు రత్న' అవార్డుతో నిర్వాహకులు కిరీటం జ్ఞాపిక ప్రశంసా పత్రం అందించి దుస్సాలువాతో అతిథులచే ఘనంగా సత్కరించారు. ఆ సంస్థల వ్యవస్థాపకుడు కళా భూషణ్ డా. పిఏ భాస్కరరావు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ రత్న బొమ్మిడి సత్యనారాయణ, మను పల్లా మిత్ర బృంద%శీ% ఆలపించిన పలు చిత్రాలలోని సినీ గేయాలు అలరించాయి.కార్యక్రమంలో సన్ మూర్తి, దుగ్గివలస దివాకర్,జిఎస్ నాయుడు, రవికుమార్,బాబూరావు ఇతర ప్రముఖులు,అవార్డు గ్రహీతలు, పలువురు కళాకారులు సమాజ సేవకులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి

## - ప్రధాన బడ్జెట్ అంచనాలూ మార్చాలి

**విశాఖపట్నం, నవంబర్ 16(ప్రజాక్షేత్రం)**

గత ప్రభుత్వం రద్దు చేసిన అన్ని సంక్షేమ పథకాల పునరుద్దరణకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు పెంచి తదనుగుణంగా ప్రధాన బడ్జెట్ అంచనాలు మార్చాలని విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సవరణలు ప్రతిపాదిస్తూ శనివారం పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మూసివేసిన ఎస్సీ కార్పొరేషన్ తెరవడం సంతోషమే కానీ, కేవలం 341 కొట్లు కేటాయించడం సరికాదని, దాన్ని 1,000 కోట్లకు పెంచాలన్నారు. విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేస్తూ విద్యుత్ బడ్జెట్ కు 17 వేల కోట్లు కలిపి 25వేల 115 కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీల ఉచిత విద్యుత్తును 300 యూనిట్లకు పెంచి ఆ బడ్జెట్‌ను 450 కోట్లుగా మార్చాలని, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం, చంద్రన్న పెళ్లి కానుక, భూమి కోనుగోలు వంటి ఇతర పథకాలకు మరో రూ. 2,600 కోట్లు, శిథిలమైన హాస్టల్ భవనాలు నిర్మాణం కోసం 6,000 కొట్లు, మెస్ చార్జీలు, ఇతర మౌలిక సదుపాయాలు 1,500 కోట్లతో కలిపి రద్దు పథకాల అమలు కోసం 6,000 కోట్లు, ఎమ్ఎస్ఎమ్ ఈ సబ్సిడీ 50 శాతానికి పెంచి, ఇళ్ల స్కీంలో సబ్సిడీని 3 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. మొత్తం సాంఘిక సంక్షేమ శాఖకు సబ్ ప్లాన్ వాటా మొత్తం 34,226 కోట్లకు పెంచాలన్నారు. ధరల నియంత్రణకు ప్రైస్ కంట్రోల్, ఫండ్‌కి 4 వేల కోట్లు, సాధారణ వెల్ఫేర్ నిధికి మారో 1,000 కోట్లు కేటాయించాలని సుమారు 10 సవరణలను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ప్రకటించారు. అలాగే సబ్ ప్లాన్ నోడల్ కమిటీల్లో దళిత సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. పై సవరణలు ఏయే శాఖలకు ఎంతెంత అనేది నిర్మాణాత్మకంగా లెక్కలతో సహా చూపిస్తూ మొత్తం బడ్జెట్ అంచనాలను 2,94,427 కోట్లను 3,32,198 కోట్లకు సవరించాలని పేర్కొన్నారు.ఇవన్నీ సభలో అడిగే అవకాశం ఉన్న ప్రతిపక్షం, సభకు రానని అలిగి కూర్చోవడం ప్రజా




ప్రాతినిధ్య చట్టాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని తక్షణమే వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సోడ రాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఎస్పీ ఏఐడిఆర్ఎఫ్, డిహెచ్‌పి ఎస్ కెవిపిఎస్, కేఎన్ పిఎస్. భీమ్ సేన్ వార్, అలుమినా, ఆర్‌కే పి,డికే ఎస్ఎస్, డిహెచ్ఎస్ ఎస్, దళిత సేన తదితర సంఘాల నుండి ఎస్ రమేష్, జి.రాంబాబు, కె.ప్రకాష్, వై.రాజు, పట్టా రమేష్, ప్రొఫెసర్ కోడి జాన్, పతివాడ రాంబాబు, వేణు గోపాల్, గుడివాడ అప్పారావు, 'మాల మంగ వేణి మాట్లాడారు. కస్తూరి వెంకట్రావు, విదసం నాయకులు జాజి ఓంకార్, నిర్మల, బంటు కృష్ణారావు, సి.హెచ్.మధుబాబు, గుడివాడ ప్రసాద్, కుమార్, భాస్కర్, ఈశ్వర్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో దందా..!

- రిమాండ్ పెట్టడం... బెయిల్ పెట్టే లాయర్ని కూడా వాళ్లే ఇస్తారు...!
- ఇలవేల్పుగా న్యాయవాది శ్రీనివాసుడు..!
- చక్రం తిప్పుతున్న కొంతమంది లంచగొండి పోలీసులు.

**విశాఖపట్నం, నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

విశాఖపట్నం జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అక్రమంగా నిల్వ ఉంచిన లిక్కర్ బాటిల్స్ తో దొరికిన వాళ్ళని పట్టుకొని కోర్టుకు తరలించి రిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉంది ఇక్కడ నుండే అసలు కథ మొదలవుతుంది. రిమాండ్ చేసిన ఖైదీని బెయిల్ కూడా ఈ ఎక్సైజ్ స్టేషన్లో ఉండేటి కొంత మంది లంచగొండి పోలీసులు కక్ష దారులను మధ్యపెట్టి వీరి ఆస్థాన భాగస్వామ్య ఇలవేల్పు అయిన న్యాయవాది శ్రీనివాసుడి దగ్గర బెయిల్ పెట్టుకోమని ఒత్తిడికి గురి చేయడం ఆశ్చర్యార్థకం. మేము చెప్పిన లాయరు అయితే ఒక్కరోజులోనే బెయిల్ వచ్చేస్తుందని జడ్జిలు కూడా మాకు అనుకూలంగా



నడుచుకుంటారని మాయ మాటలు చెబుతూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. పోలీసులు చెప్పి న లాయర్ అయితే త్వరగా బెయిల్ వస్తుందని నమ్ముతున్న ముద్దాయి కుటుంబ సభ్యుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసి మోసం చేస్తున్నారు. ముద్దాయి కుటుంబ సభ్యు లు చేసేదేమీ లేక పోలీసులకు మరియు ఆ సిండికేట్ లాయర్కు భయపడి గమ్మున అడిగింది ఇచ్చి మోసపోతున్నారు. దీనివల్ల కక్షిదారులు నష్టపోవడమే కాకుండా కొత్తగా వచ్చిన న్యాయ వాదులకు పని దొరకకుండా ఈ సిండికేట్ న్యాయవాదే పోలీసులతో కొమ్మక్కై అక్రమ వసూళ్లు చేస్తూ పంచుకుంటు న్నారు. ఇకనుండి అయినా ఈ లంచగొండి పోలీసులు లాయ రు సిండికేట్‌గా చేస్తున్న అక్రమ వసూళ్లుని నివారించాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలు కూడా ఇలాంటి సిండికేట్లు నమ్మకుండా మీకు నమ్మకంగా ఉన్న తెలిసిన న్యాయవాదుల్ని నియమించుకోవాలని మోసపోయిన కక్షిదారులు కోరుకుంటున్నారు

## రోడ్డు ప్రమాద బాధితుడికి రూ. 10000 సాయం

- మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి" దాతృత్వం పై హర్షం

**విశాఖ, దక్షిణం నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి సాగర్ దుర్గా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లండ నూకరాజుకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10000 ఆర్థిక సాయం అందజేశారు. జీవీఎంసీ 38వ వార్డు బుక్కా వీధికి చెందిన లండ ఎర్రమ్మ కుమారుడు లండ నూకరాజు ను ఆస్పత్రి కి వెళ్లి పరామర్శించారు. వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో మెడికల్ ఖర్చులకు రూ. 10000 నగదును ఇచ్చారు. ఆసుపత్రి ఎండి తో మాట్లాడి ఆసుపత్రి బిల్లులో రూ. 30 వేలు తగ్గించే విధంగా ఏర్పాటు చేసారు. పేదల కష్టాలే తన కష్టాలు గా భావించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన సేవ లు కొనసాగించడం పట్ల బాధితులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ ప్రజలతో తనది విడదీయరాని బంధమని, చిన్నప్పటినుండి పెరిగిన ఈ ప్రాంతం ప్రజలతో తన జీవిత తెలియకుండానే ముడిపడే పోయిందన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాల్లో తాను కూడా అండగా ఉండే విధంగా సాయం అందిస్తున్నట్లు వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, గనగళ్ల రామరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు దర్గా జాతర ఉత్సవాలు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా నవంబర్ 17 (ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం గుడు పల్లి ఔరంగనగర్ గ్రామంలో వైభవంగా జరుగుతున్న హజ్రత్ సిద్ధ పీర్ జాతర ఉత్సవాల్లో పాల్గొని దర్గాను దర్శించుకుని ప్రార్థనల్లో పాల్గొన్న జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మొగడంపల్లీ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్,మాజీ యం.పి.టి.సి గోవర్ధన్ రెడ్డి,బి.గోపాల్, హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్,న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, గౌసోద్దిన్ పటేల్, జుబేర్ అడ్వకేట్, నిజాం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్.

**అనకాపల్లి,నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**



జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు ఎక్స్ ఖాతా ద్వారా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శు భాకాంక్షలు తెలిపారు.సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరే పాత్రికేయుల కృషి గణనీయ మైందన్నారు.పాత్రికేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు.పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లని చోటే ప్రజాస్వామ్యం వెల్లు విరు స్తుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పాటు పడుతూ సమాజంలో తప్పులను ఎండగొడుతున్న పాత్రికేయ మిత్రులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీతల మూర్తి డైరెక్షన్‌లో జీవీఎంసీ ఓవర్ యాక్షన్...

## - 22వ వార్డులో చిరువ్యాపారుల బడ్డీల తొలగింపు..

**విశాఖపట్నం, నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

పీతల మూర్తి డైరెక్షన్ లో జీవీఎంసీ అధికారులు సిబ్బంది ఓవర్ యాక్షన్ చేసి, చిరు వ్యాపారులకు జీవనోపాధి లేకుండా చేశారు.22వ వార్డులో చిరు వ్యాపారుల బడ్డీల తొలగింపు జీవీఎంసీ 22వ వార్డులో శనివారం ఉదయం తోపుడు బండ్లు, బడ్డిలు తొలగింపు తీవ్ర ఉద్రిక్తత దారితీసాయి. వార్డులో చిరు వ్యాపారాలు చేయడానికి వీలు లేకుండా స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టులో కేసు వేశారు. ఆయన వేసిన కేసు మేరకు రోడ్ ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాల వంకతో పీతల మూర్తి డైరెక్షన్లో జీవీఎంసీ టౌన్ ప్లాన్ సిబ్బంది యాక్షన్కు దిగారు. దాదాపు 400 మంది జీవీఎంసీ సిబ్బంది, పోలీసులు శివాజీ పాలెం చేరుకున్నారు. పెద్ద క్రేనులు లారీలు, జేసిబిలతో వార్డులో పహారా కాశారు. స్థానికులకు ఏం జరుగుతుందో తెలిసేలోపే బడ్డిలను ఒక్కొక్కటిగా తొలగించి లారీల పైకి ఎక్కించారు. దీంతో చిరువర్తకలకు బడ్డీలు దగ్గర చేరుకొని తీవ్రంగా జీవీఎంసీ సిబ్బందితో వాదనకు దిగారు. కార్పొరేటర్ పీతల మూర్తి హైకోర్టులోకేసు వేశారని, హై కోర్టు ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలివ్వగా తాము బడ్డీలను తొలగిస్తున్నామని వారికి సర్ది చెప్పారు. తమకి ఇదే బ్రతుకు తెరవని బడ్డీలు తీస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని కన్నీళ్లు పెడుతూ విలపిస్తూ అధికారుల కాళ్ళ ఏళ్ళ పడడం స్థానికులను సైతం కలిచి వేసింది. అయినా అధికారులు బడ్డీలను బలవంతంగా తొలగించి లారీల పైకెక్కించి తీసుకొని వెళ్ళిపోయారు. మరికొన్ని బడ్డీలను ధ్వంసం చేశారు. కొందరి బడ్డీలు ధ్వంసం చేయమని పీతల మూర్తి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి చెప్పగా వాటిని పూర్తిగా ధ్వంసం చేయడం గమనార్హం. టౌన్ ప్లానింగ్ చర్యలకు ఆగ్రహం తెచ్చుకున్న చిరువర్తకలు పీతల మూర్తి డౌన్ డౌన్, పీతల మూర్తిని అరెస్టు చేయాలని పెద్ద పెద్ద నినాదాలతో వార్డులో ర్యాలీ




నిర్వహించారు. వారికి మద్దతుగా స్థానికులు నిలిచి మూర్తి యాదవ్ ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నాల్ని పోలీసులు భగ్నం చేసి అరెస్ట్ చేస్తామని భయపెట్టారు. చిరువర్తకలు వెనక్కు తగ్గకుండా పీతల వాని పాలెం జంక్షన్ లో మూర్తి యాదవ్ అరాచకాలు నశించాలని భారీగా ప్రదర్శన చేపట్టారు. మూర్తి యాదవ్ బ్యానర్లకు చెప్పులతో కొట్టి కసి తీరా తిట్టి తమ కడుపు మంటను వెల్లగక్కారు. ఏది ఏమైనా పీతల మూర్తి ఆగడాలపై చిరు వ్యాపారులతో పాటు వార్డులోని ప్రజలు కూడా నిరసన చేస్తూ ఆందోళనకు దిగడం విశేషం. ఇప్పటికే పీతలు మూర్తి పరువు అటు మీడియాలోనూ, ఇటు స్థానిక ప్రజల్లోనూ గంగలో కలిసిపోయిందని, ఆయన రాజకీయ భవిష్యత్తు సున్నా అని కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ఆదివారం 17 నవంబర్ 2024

# రెండో విడుత నమోదుపైనే ఆశలు

**మంచిర్యాల, నవంబరు 16(ప్రజాక్షేత్రం):**

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటరు నమోదు ప్రక్రియ ఆశించిన మేర జరగలేదు. ఎలక్షన్ కమిషన్ రెండో విడత ఓటరు నమోదుకు అవకాశం ఇచ్చింది. దీంతో బరిలో నిలచే ఆశావహులు ఓటరు నమోదుపై ఆశలు పెంచుకున్నారు.ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో సుమారు 8 లక్షల వరకు గ్రాడ్యుయేట్లు ఉంటారని అంచనా వేయగా, అందులో 50 శాతం మేర కూడా ఓటరు నమోదు కాలేదు. టీచర్ల ఓటరు నమోదులో కూడా అంతంత మాత్రంగానే ఉంది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 300 మండలాలకు సంబంధించి ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జీవన్‌రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూకు చెందిన రఘోత్తంరెడ్డిలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి పదవీ కాలం ఫిబ్రవరిలో ముగియనుండగా సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6వ తేదీ వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగింది.

**నాలుగో స్థానంలో మంచిర్యాల జిల్లా....**

ఓటరు నమోదు ప్రక్రియలో రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా నాలుగో స్థానంలో ఉంది. 30వేల పై చిలుకు ఓటరు నమోదులో మొదటి స్థానంలో కరీంనగర్ ఉం డగా, ద్వితీయ స్థానంలో జగిత్యాల, తృతీయ స్థానంలో సిద్దిపేట, నాలుగో స్థానంలో మంచిర్యాల జిల్లాలు ఉన్నా యి. మంచిర్యాల జిల్లాలో గత ఎమ్మెల్సీ ఎన్నికల సం దర్భంగా 15వేల మంది ఓటరుగా నమోదు చేసుకోగా, ఈసారి 30వేల పైచిలుకు మంది దరఖాస్తు చేసుకొన్నారు. జిల్లాలో ముఖ్యంగా యువత నుంచి మంచి స్పందన లభించింది.

**రెండో విడుతపైనే ఆశావహుల ఆశలు...**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6 వరకు ఎలక్షన్ కమిషన్ గడువు విధించింది. ఊహించినంతగా ఓటరు నమోదు కాక పోవడంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడుతున్న ఆశావహులు నిరుత్సాహానికి గురయ్యారు. ఆశావహులే రంగంలోకి దిగి వారి పట్టభద్రులు సర్టిఫికెట్లు సేకరించి ఓటరు నమోదు చేశారు. ఎలక్షన్ కమిషన్ రెండో విడుత ఓటరు నమోదుకు అవకాశం




కల్పించడంతో ఓటర్ల సంఖ్య మరో లక్షన్నర వరకు పెరిగే అవకాశాలున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండో విడుతలో భాగంగా ఈ నెల 23 నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు ఎలక్షన్ కమిషన్ తుది గడువు విధించింది.

**ఊపందుకున్న ప్రచారం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి ఎన్నికల ప్రచార సందడి పెరుగుతోంది. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి పోటీ నెలకొనడంతో టీచర్లకు ఓటరు నమోదు తప్పనిసరి అయింది. అయినప్పటికీ ఉపాధ్యాయుల నుంచి స్పందన అంతంతే ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**దమ్మపేట నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో శనివారం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షత బీఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ తప్పులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎండకట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆందోళన చేసిన గిరిజనులు




**అశ్వరావుపేట నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట మండలం ఎర్రగుంపు వద్ద శనివారం గిరిజనులకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అటవీ భూముల్లో శుక్రవారం సాయంత్రం గుడిసెలు వేశారంటూ ఉదయాన్నే అశ్వారావుపేట ఫారెస్ట్ అధికారులు గుడిసెలను తొలగించారు. దానికి ఆగ్రహించిన గిరిజనులు రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఆందోళనలో పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## డ్రైవర్ పై కాంట్రాక్టర్ దౌర్జన్యం

**అశ్వారావుపేట నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**



అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనుల కాంట్రాక్టర్ రోడ్డు ప్రమాద బాధితుడిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి రాజమండ్రికి ట్రాలీ వాహనంలో మొక్క జొన్నల విత్తనాల లోడు వెళు తోంది. శనివారం తెల్లవారుజామున అశ్వారావు పేటకు రాగా లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా ఉన్న డివైడర్ ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో రాజమండ్రికి చెందిన ట్రాలీ డ్రైవర్ మచిగిరి నూకరాజుకు స్టీరింగ్ బలంగా తగిలి పలుచోట్ల గాయాలు అయ్యాయి. నిర్మాణంలో ఉన్న డివైడర్ కూడా స్వల్పంగా దెబ్బతింది. దాంతో బాధితుడు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని వాహనం వద్దే వేచి ఉన్నాడు. ఈ క్రమంలో బాధితుడిపై సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టర్ దౌర్జన్యానికి పాల్పడ్డాడు అని తెలిపారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు

## మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్

**అనకాపల్లి, నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తినాయుడు మృతిపై అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు అని పూర్తి ఆరోగ్యం తో యధావిధిగా కోలుకొని తిరిగి వస్తారని అందరూ ఆశించగా ఈరోజు ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించి కొద్దిసేపటి క్రితం స్వర్గస్తులయ్యారు అనే వార్త ఎంతో తీవ్రంగా కలచివేసిందని అన్నారు.నారా కర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించిన రామ్మూర్తి నాయుడు గారు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక సేవలు అందించిన వ్యక్తిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించారని పేర్కొన్నారు.రామ్మూర్తి నాయుడు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ బాధాకరమైన సమయంలో కుమారులు కథానాయకుడు నారా రోహిత్ మరియు నారా గిరీష్ గార్లకు దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఈ బాధ నుంచి త్వరగా కోలుకునే మానసికశక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి,మంత్రి లోకేష్ కి భగవంతుడు అందించాలని అని వ్యక్తం చేస్తూ నారా వారి కుటుంబ సభ్యులకు, అభిమానులుకు ప్రగాఢ



సానుభూతి తెలియజేసారు.అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయం,పూడిమడక రోడ్, అనకాపల్లి. రామబ్రహ్మం గారికి వివరించారు. విశాఖ బాలోత్సవం నవంబర్ 19,20,21 తేదీల్లో సెయింట్ ఆంథోనీ ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తున్నామని, దీనికి అవసరమైన ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుతున్నాయని, 19 న 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథుల్లో ఒకరుగా రామబ్రహ్మం హాజరు కావాలని కోరారు. అందుకు బేతవోలు సానుకూలంగా స్పందిస్తూ తప్పక హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావుతో బాటు విశాఖ బాలోత్సవం అధ్యక్షులు పి. రఘు, కమిటీ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌కి మండలంలో స్థలం కేటాయింపు

**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**


అశ్వరావుపేటశాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరసా వెంకట్ గారి చొరవతో అత్యవసర సమయంలో సేవలందిస్తున్నటువంటి 108 (సంజీవని) అంబులెన్స్ కు శాశ్వతంగా అన్నపురెడ్డిపల్లి లో గల ట్రైబల్ హాస్టల్ దారిలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఈరోజు స్థానిక ఎమ్మార్వో గారు అశ్వరావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారి సమక్షంలో కేటాయించడం జరిగినది .ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు 108 సిబ్బంది కనపర్తి కళాధర్ పరాంకుశం రాజా మరియుఅన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## తిప్పనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి..

**చంద్రుకొండ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారు వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభ వించింది. ఈ రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు ఘటన స్థలం లోనే మృతిచెందారు... గ్రామస్తులు పోలీసు వారి తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కొత్త పాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పురోహి తు లుగా విధులు నిర్వహిస్తున్న చిలుమూరి సతీష్ కుమార్ శర్మ అత ని భార్య లక్ష్మీ హిమబిందు, అలాగే 10 సంవత్సరాలు వయసు గల కుమారుడుతో కొత్తగూడెం నుంచి వివిఎం బంజర వైపు వెళు తుండగా తిప్పనపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోని తీవ్ర గాయాలతో సతీష్ కుమార్ శర్మ అతని కుమారుడు చనిపోయారు. తీవ్ర గాయాలైన ఆమె భార్యను వెంటనే స్థానికులు కొత్తగూడెం



ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘట నా స్థలానికి చేరుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, చేరుకొని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి. విచారణ చేపట్టారు.

## మల్లయ్య జాతర మహోత్సవ పోస్టల్ విడుదల

**ఆర్మూర్ నవంబర్:16(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆలూర్‌మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ఆలూర్ కండె రాయు డి మల్లయ్య(జాతర) మహోత్సవ ఆహ్వా న పోస్టల్‌ను శనివారం ఆలూర్ మండ ల తహసిల్దార్ వారి చేతుల మీదగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆవి ష్కరణకార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రె టరీ రాజలింగం అలాగే గ్రామ అభివృ ద్ధి కమిటీ అధ్యక్షులు బార్ల ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు తిర్మన్‌పల్లి నవనీత్, క్యాషి యర్ కామణి



సుమన్,సభ్యులు కళ్లెం మల్లేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ బేతవోలు రామబ్రహ్మం చేతుల మీదుగా విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖపట్నం, నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

నవంబర్19 నుండి21 వరకు నిర్వహించబడుతున్న విశాఖ బాలోత్సవం యొక్క పోస్టర్‌ను ప్రఖ్యాత తెలుగు భాషా కోవిదులు,కేంద్ర సాహిత్య అకా డమీ అవార్డు గ్రహీత బేతవోలు రామబ్రహ్మం నివాసంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జిఎస్ రాజేశ్వరరావు బాలోత్సవ కార్యక్రమ వివరాలను రామబ్రహ్మం గారికి వివరించారు. విశాఖ బాలోత్సవం నవంబర్ 19,20,21 తేదీల్లో సెయింట్ ఆంథోనీ ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తున్నామని, దీనికి అవసరమైన ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుతున్నా యని, 19న 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథుల్లో ఒకరుగా రామబ్రహ్మం హాజరు కావాలని కోరారు. అందుకు బేతవోలు సాను కూలం గా స్పందిస్తూ తప్పక హాజరవుతానని తెలి పారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావుతో బాటు విశాఖ బాలోత్సవం అధ్యక్షు లు పి. రఘు, కమిటీ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సమగ్ర కుటుంబ సర్వే



**పెద్దేముల్ నవంబర్ 16(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎన్యుమరేటర్ ఆంజనేయులు పేర్కొన్నారు. సర్వే కోసం మధ్యాహ్నం సమయంలో ఇంటింటికి వెళ్ళినప్పటికీ ప్రజలు సంయమనం పాటిస్తూ సర్వేకు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ క్రమంలో తనకు కేటాయించిన కుటుంబాలు ఇప్పటికే 50 శాతం సర్వే పూర్తయిందని, మిగిలిన సగం భాగం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా సర్వేను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరు కూడా అయోమయానికి గురి కావద్దని, తప్పకుండా ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ప్రతి కుటుంబం నుండి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఎవ్వరూ..వదంతులు నమ్మొద్దు అని ప్రతి కుటుంబాన్ని తప్పకుండా సందర్శిస్తామని ఆయన తెలిపారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలి

**- షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్**




**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

విద్యార్థులు శ్రద్ధగా చదివి వృద్ధిలోకి రావాలని షాబాద్ విద్యాధికారి లక్ష్మణ్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నృత్య ప్రదర్శన, ఫ్యాన్సీ డ్రెస్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేయించారు. దాతల సహకారంతో విద్యార్థులకు క్రీడా యూనిఫామ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జ్యోత్స్న, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ శకుంతల పాండు, జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల అధ్య క్ష, కార్యదర్శులు డేవిడ్ రెడ్డి, శ్రీ. కృష్ణ, ఉపాధ్యాయులు మహాదేవి, అరుణ, శ్రీనివాస్, గోవింద్ పాల్గొన్నారు.ఫోటో విద్యార్థులతో ఉపాధ్యాయులు

## వైజ్ఞానిక సదస్సు ఏర్పాట్లపై సమీక్ష



**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):**

అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సోమవారం నుంచి నిర్వహించే రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక సదస్సు నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరాచారి గారి అధ్యక్షతన జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు గారు జిల్లా సైన్స్ ఆఫీసర్స్‌తో కలసి స్థానిక శాసనసభ్యులుజారె ఆదినారా యణ గారు అన్నపురెడ్డిపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయుల కుసదస్సునిర్వహణ ఏర్పాట్ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు...

# 'నడుస్తున్న' అక్షరానికి మరొక 'బాధ్యత'

హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

నూట ఏడేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నేడు "అల్లిక వారసత్వం" ప్రాతినిధ్యం వహిస్తుంది. వేల యేళ్ల అసమాన సామాజిక కట్టుబాట్లను ధిక్కరిస్తూ, చైతన్య ప్రవాహమై ముందుకు నడుస్తుంది. ఉస్మానియా అంటేనే తెలంగాణ గుండెకాయ. తెలంగాణ సామాజికార్థిక, రాజకీయ చరిత్రలో ఉస్మానియా విశ్వవిద్యాలయానిది ప్రత్యేక చరిత్ర. నిత్య కల్లోల సామాజిక, రాజకీయార్థిక చలనాలకు వేదిక. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలు తొలి, మలిదశ తెలంగాణోద్యమం, విప్లవోద్యమం, స్త్రీ, దళిత, మైనారిటీ, ప్రాంతీయ అస్తిత్వోద్యమాలు, ప్రత్యేక తెలంగాణ సాధన వరకు అన్ని భావాలకు, భావ సంఘర్షణలకు, సంవాదాలకు కుదురు ఉస్మానియా విశ్వవిద్యాలయమే. ఇంతటి ఘన చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయానికి ప్రతిరూపం ఆర్ట్స్ కాలేజి. ఈ ఆర్ట్స్ కాలేజి వేదికగానే తెలంగాణ ఆకాంక్ష విశ్వవ్యాప్తం అయింది. తెలంగాణ నలుమూలల నుండి వచ్చిన 'పల్లె పొద్దులు' ఇక్కడ ఉదయిస్తాయి. ఆర్ట్స్ కాలేజి 'ఆకాశమై' నిలుస్తుంది. ఇంతటి ప్రత్యేకత కలిగిన ఆర్ట్స్ కాలేజికి ప్రిన్సిపల్‌గా "ప్రొఫెసర్ చింతకింది కాశీం" నియమితులయ్యారు. బోధన, పరిశోధనల్లో అత్యున్నత విలువలను పాటిస్తూ, విశ్వవిద్యాలయ ప్రమాణాలను మెరుగు పరిచే విధంగా కృషి చేసిన ప్రొఫెసర్ చింతకింది కాశీంను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమించడం అరుదైన గౌరవం. ప్రొఫెసర్ సి. కాశీం ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లా, పూర్వపు మహబూబ్ నగర్ జిల్లా, లింగాల మండలం, అంబట్‌పల్లి గ్రామంలో పేద మాదిగ కుటుంబంలో "ఈరమ్మ, హుస్సేన్" దంపతులకు 1977లో పుట్టారు. పేదరికం మూలంగా చిన్నతనంలో పాఠశాలకు వెళ్లలేదు. పశువులతోనే సహవాసం చేశారు. పశువుల కాపరిగా ఉంటూనే గ్రామాల్లో కోలాటాలు, నాటకాలు ఆడటం వంటి వాటిల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆనాడు గ్రామాల్లోకి వచ్చిన వయోజన విద్య అనే కార్యక్రమం ద్వారా అక్షరాలు దిద్దారు. తర్వాత నేరుగా లింగాల మండలంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి (1992) వరకు చదివారు. ఆ తర్వాత మెదక్ జిల్లా హత్నూరలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌ని (1994)లో పూర్తి చేశారు. గ్రాడ్యుయేషన్ కోసం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత నిజాం కాలేజీలో(1995-98) చేరారు. కలెక్టర్ కావాలనే కోరికతో విస్తృతాధ్యయనం ప్రారంభించారు. కానీ, నాటి కల్లోల పరిస్థితులు ప్రొ. సి. కాశీంని విద్యార్థి రాజకీయాల వైపు మరల్చాయి. ఒక రకంగా చెప్పాలంటే సామాజిక బాధ్యతగా విద్యార్థి రాజకీయాలను చేపట్టాల్సి వచ్చింది. తను పుట్టి పెరిగిన ప్రాంతం ప్రభావం కావచ్చు, కుటుంబ నేపథ్యం కావచ్చు, లేదా తండ్రికి ఉన్న రాజకీయాల పరిచయం కావచ్చు మొత్తానికి ప్రొ. సి. కాశీం విద్యార్థి ఉద్యమాల వైపుకు ఆకర్షితులయ్యారు. విద్యార్థి రాజకీయాల్లో ఎటువంటి కృషి చేశాడో, అంతకు మించి చదువుల్లో రాణించారు. విద్యార్థి దశ నుండే వ్యాసాలు రాయడం, ప్రసంగాలు ఇవ్వడం తప్పనిసరి అయ్యాయి. దీని కోసం విస్తృతాధ్యయనం చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం. ఏ తెలుగు (2001) చేశారు. తెలంగాణ సాధన లక్ష్యంగా సాగుతున్న ఉద్యమానికి, అనుబంధంగా "తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్" (1998)ని స్థాపించారు. విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేశారు. ఇదే క్రమంలో ప్రతిష్టాత్మక హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో "ప్రపంచీకరణ వ్యతిరేక కవిత్వం" అనే అంశంపై పరిశోధన చేసి, 2003లో ఎం. ఫిల్ పట్టాను పొందారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని "ఆంధ్ర సారస్వత పరిషత్"లో 2004లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం వచ్చింది. ఈ సారస్వత పరిషత్తులో సాయంత్రం కళాశాల నడిచేది. ఆర్థిక, సామాజిక పరిస్థితులు బాగాలేని విద్యార్థులు అందులో చేరేవారు. అది కూడా తక్కువ సంఖ్యలో. అక్కడ ఓ కాలేజి ఉంటుందని, అక్కడ చదువుకోవచ్చనే సమాచారం ఎక్కడ ప్రచారంలో లేదు. ఈ పరిస్థితులను గమనింపులోకి తెచ్చుకొని, విద్యార్థులను ప్రోత్స హిస్తూ, విద్యార్థుల సంఖ్యను పెంచారు. క్రమంగా అక్కడి పరిస్థితులను చక్కదిద్దుతూ, విద్యార్థులకు అవసరమైన మానసిక స్థైర్యాన్ని అందించారు. అక్కడ రాత్రిపూట చదువుకున్న విద్యార్థులను ఎందరినో ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దారు. వారందరు ఇప్పుడు పాఠశాల ఉపాధ్యా యులుగా, జూనియర్ కాలేజి లెక్చరర్స్‌గా, డిగ్రీ కాలేజి లెక్చరర్స్‌గా, రాజకీయ నాయకులుగా, పోలీస్ ఆఫీసర్లుగా, వివిధ వ్యాపార సంస్థల్లో సభ్యులుగా స్థిరపడ్డారు. సారస్వత పరిషత్తు కళాశాలకు ప్రిన్సిపల్‌గా రెండేళ్లు సేవలందించారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "ప్రపంచీకరణ వ్యతిరేక సాహిత్యం" అనే అంశంపై పరిశోధన చేసి, 2009లో పిహెచ్డీ పట్టాను సాధించారు. విద్యార్థుల్లో విద్యార్థిగా రూపొందారు. అధ్యాపకుడు నిరంతర



విద్యార్థేగా మరి. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న క్రమంలో ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు, రాజకీయ భావజాలాన్ని తెలంగాణ సమాజంలో వ్యాప్తి చేయడం కోసం 2011లో "నడుస్తున్న తెలంగాణ మాస పత్రిక"ను ప్రారంభించారు. ప్రధాన సంపాదకుడిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పటివరకు నిరాటంకంగా నడిపిస్తున్నారు. వీరి పత్రిక నిర్వహణ ప్రత్యేకతల మూలంగానే యూజిసి "నడుస్తున్న తెలంగాణ మాస పత్రిక"ను కేర్ లిస్ట్ జర్నల్‌గా గుర్తించింది. నేడు ఈ పత్రిక భాష, సాహిత్య, సామాజిక శాస్త్రాల పరిశోధనల్లో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 2013లో బాధ్యతలు చేపట్టారు. నిజాం కాలేజిలో తెలుగు శాఖాధ్యక్షులుగా ఉండి విద్యార్థులను భాష, సాహిత్యాల పరిశోధనల వైపు మళ్లించారు. అక్కడ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచారు. ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్ నిర్దేశం చేశారు. అలా రూపొందిన వారిలో నేను ఒకన్ని. ప్రొ. సి. కాశీం ఎంతటి నిబద్ధత కలిగిన పరిశోధకుడనే విషయం ఈ కింది విషయాన్ని గమనిస్తే తెలుస్తుంది. తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ ప్రాతినిధ్యం చాలా తక్కువ. తెలంగాణ ప్రాంతం నుండి సాహిత్య చరిత్రలు తక్కువగా వచ్చాయి. ఈ పరిస్థితిని గమనించి ప్రొ. సి. కాశీం "తెలంగాణ సాహిత్య చరిత్ర - నిర్మాణం" (2016) అనే రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఇందులో ప్రొ. సి కాశీం చేసిన ప్రసంగం తెలంగాణ సాహిత్య చరిత్ర నిర్మాణ ఆవశ్యకతను చర్చిస్తూ, తెలుగు సాహిత్యంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని చర్చకు తెచ్చింది. ప్రొ. సి. కాశీం తెలుగు సాహిత్యంలో కవిగా, రచయితగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా భిన్న రంగాల్లో తన ప్రతిభను కనబరిచారు. ఈ క్రమంలోనే 2017లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2021లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి, పాఠ్య ప్రణాళికలను రూపొందించారు. ఆధునిక విద్యావసరాలకు అనుగుణంగా, ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టారు. తెలుగు భాషా, సాహిత్యాలను ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్న విద్యార్థుల కోసం "తెలుగు భాష - సాంకేతికత" వంటి కోర్సులను రూపొందించారు. డిగ్రీ మూడవ సంవత్సరం చదివే విద్యార్థుల కోసం వివిధ సాహిత్య ప్రక్రియలలో రాసే నైపుణ్యాలను పెంచుకోవడానికి కావల్సిన పాఠ్య ప్రణాళికలను రూపొందించారు. ఇప్పటివరకు 300 పైగా సామాజికార్థిక, రాజకీయ, సాహిత్య వ్యాసాలు, యూజిసి వారి సహకారంతో నిర్వహించిన జాతీయ సెమినార్లలో 50కి పైగా పరిశోధన పత్ర సమర్పణలు చేశారు. 2011లో 'తెలంగాణ ఉద్యమాలు - పాట', 'ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు - విద్వేష రాజకీయాలు', 2013లో 'పరిశోధన పత్రాలు', 'ప్రపంచీకరణ వ్యతిరేక కవిత్వం', 'ప్రపంచీకరణ వ్యతిరేక సాహిత్యం', 'నేను తెలంగాణోన్ని మాట్లాడుతున్న' వంటి పుస్తకాలను ప్రచురించారు. అలాగే 2015లో 'తెలంగాణ సాహిత్యం', 'కాశీం కవిత్వం', 'ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ - సామాజిక న్యాయం', 'రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలు అగ్రకు లత్వం', 'కాగితం మీద అక్షరానికి కమిటైన కవి', 2020లో 'అకడమిక్ అన్ టచ్‌బులిటి' వంటి పుస్తకాలను ప్రచురించారు. సమాజంలో మౌలిక మార్పు రావాలనే దృక్పథం, సాహిత్యంపై తనకు ఉన్న ఆసక్తి వలన "విప్లవ రచయితల సంఘం"లో గత పాతికేళ్లుగా పని చేస్తున్నా రు. గత 21 సంవత్సరాల నుండి అధ్యాపక జీవితాన్ని కొనసాగిస్తు న్నారు. పరిశోధనలో అత్యున్నత ప్రమాణాలను ప్రవేశపెట్టారు. దీనితో పాటు వందలాది పుస్తకాలకు ముందుమాటలు, వేలాది సభల్లో ప్రసంగాలు ఇస్తున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన తెలుగుశాఖకు 2022 2024 వరకు శాఖాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే అప్పటివరకు పరిశోధనలో వెనకపడ్డ పరిశోధకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిచేత పరిశోధనలను పూర్తి చేయించారు. పరిశోధన పర్యవేక్షకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులను పర్యవేక్షించడంలో వస్తున్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణను రూపొందించారు. పరిశోధన ప్రమాణాలను పాటించేలా తగు చర్యలు తీసుకున్నారు. పరిశోధన ప్రమాణాలకు అందని సిద్ధాంత గ్రంథాలను తిరస్కరించారు. తెలుగుశాఖలో చదివిన విద్యార్థులతో ఒక పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసారు. పూర్వ విద్యార్థుల సహకారంతో బోధన, పరిశోధన రంగాల్లో రావాల్సిన అంశాలపై సుదీర్ఘ చర్చను నిర్వహించారు. ఈ క్రమంలోనే డిగ్రీ కాలేజీల్లోని బోధన సిబ్బంది కోసం ఓటియంటేషన్, రిఫ్రెషర్ కోర్సులను నిర్వహించారు. బోధన పద్ధతుల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా రిఫ్రెషర్ కోర్సు పాఠ్యాంశాలను రూపొందించారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలు తెలుగు భాషా సాహిత్యాల బోధనకు ఎలా ఉపయోగపడతాయి అన్న కోణంలో పాఠాలను రూపొందించారు. ఆయా రంగాల్లోని ప్రసిద్ధమైన విషయ నిపుణులతో ప్రసంగాలిప్పించారు. ఆర్ట్స్ కాలేజీ వేదికగా కవితా సింగిడి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ కవిత రూపాలలో ఉన్న కవిత్వాన్ని చదివి, పాడి వినిపించే కార్యక్రమానికి రూపకల్పన చేశారు. విద్యార్థులతో కలిసి భువన విజయం అనే నాటకాన్ని వేశారు. ఇందులో శ్రీకృష్ణదేవరాయల పాత్రలో ప్రొ. సి. కాశీం విద్యార్థులను అలరించారు. "గద్దర్ పాటతో ఒక రోజు" సభను విజయవంతంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, తన విద్యార్థి గద్దర్‌కి ఘన నివాళులు అర్పించింది. ప్రొ. సి. కాశీం ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను చేపట్టి, 3000 మందితో సభను విజయవంతం చేశారు. అనేక పుస్తకావిష్కరణలు, పుస్తకాలపై చర్చలు, కవితా పఠనం వంటి సాహితీ కార్యక్రమాలను తెలుగుశాఖ అధ్యక్షునిగా ఉన్న సమయంలో నిర్వహించారు. ఓయూ సాహిత్య వేదిక అనే విద్యార్థి విభాగానికి తగిన సూచనలు ఇస్తూ, విద్యార్థులలో సాహిత్య అవగాహనను పెంపొందిస్తున్నారు. తెలుగు బాషా, సాహిత్యం, పరిశోధన రంగాల్లో దశ, దిశను నిర్దేశించుకోవాలనే ఉద్దేశ్యంతో "తెలుగు లిటరరీ కాంగ్రెస్ - 2024" కార్యక్రమాన్ని నిర్మాణం చేశారు. 3 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలతో పాటు, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరు అయ్యారు. 35 ప్రసంగాలు, 3 చర్చా గోష్ఠులు, 2 బహిరంగ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 4000 మంది పైగా ప్రతినిధులు, సాహితీకారులు, కవులు, కళాకారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాషా, సాహిత్యాలను సామాన్య ప్రజలకు సైతం చేరువ చేయడంలో ఈ కార్యక్రమాలు ఉపయోగపడ్డాయి. ప్రొ. సి. కాశీం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం జరపాలని ఆర్ట్స్ కాలేజి ముందరే రెండు రోజులు ధర్నా చేశారు. ఈ సందర్భంలో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. బహుశా విద్యార్థి సమస్యల కోసం పోరాడినందుకు, కేసులు అనుభవించిన ప్రొఫెసర్లు అరుదుగా ఉంటారు. ఇంత విస్తృతమైన విద్యార్థి, పరిశోధక, అధ్యాపక, పరిపాలక సమర్థత, అకడమిక్ ఎక్సలెన్స్ కలిగిన ప్రొఫెసర్‌గా యావత్తు తెలుగు సమాజంలో ప్రొ. సి. కాశీం గారికి మంచి పేరు ఉంది. ప్రజా ప్రొఫెసర్‌గా, విద్యార్థి అనుకూలమైన ప్రొఫెసర్‌గా, నిబద్ధత కలిగి ఉండి విద్యార్థుల ఎదుగుదలనే తన ఎదుగుదలగా భావించే ఉత్తమ టీచర్ ప్రతిష్టాత్మక ఆర్ట్స్ కాలేజీకి ప్రిన్సిపల్‌గా నియామకం కావడం మనందరం గర్వించదగిన విషయం. ఈ సందర్భంగా ప్రొ. సి. కాశీం గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. తమరు చేపట్టిన ఈ 'బాధ్యత'కు తోడు మరిన్ని బాధ్యతలను చేపట్టి తెలంగాణ సామాజిక, రాజకీయ, విద్య, పరిశోధన రంగాల్లో మౌలిక మార్పులు తీసుకువచ్చే విధంగా మీ ఆలోచనలు, కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను.



ఇమ్మిడి మహేందర్
తెలుగు అధ్యాపకులు, సైఫాబాద్ సైన్స్ కళాశాల, హైదరాబాద్

## ధాన్యం త్వరగా అన్లోడింగ్ చేసుకోకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్ నియోజకవర్గం నవంబర్,16ప్రజాక్షేత్రం:

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం వెల్దుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించి ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల దగ్గర నుండి ధాన్యం లారీల ద్వారా రవాణా చేసి మిల్లులకు వచ్చినప్పుడు మిల్లర్స్ త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసు కోకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని హెచ్చరించారు . ఇకముందు ఇలాంటివి జరిగితే మిల్లర్స్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, మిల్లర్స్ బ్యాంకు గ్యారంటీ ఇవ్వకపోవడం వల్ల కొనుగోలు డిలేజరిగిందని ప్రస్తుతం జిల్లాలో 73 మిల్స్ అందుబాటులోకి వచ్చినవని కొనుగోలు వేగంగా జరుగు తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో పేమెంట్ జరిగే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్

## ఆత్మహత్యకు పాల్పడినటువంటి మహిళకు అండగా ఐద్వా మహిళా సంఘం



నిజామాబాద్ నవంబర్:16(ప్రజాక్షేత్రం):

నిజామాబాద్ జిల్లా మాధవ నగర్ చెరువులో పడి ఓ మహిళ ఆత్మహత్య కు పాల్పడింది. వలస కార్మికులగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న రూప వారికి ముగ్గురు వారిలో ఇద్దరు ఆడపిల్లలు కొడుకు,భర్త ఉన్నారు. భర్తకు యాక్సిడెంట్ అయ్యి చెవులు వినబడవు, మాటలు రావు ఇలాంటి స్థితిలో వారి కుటుంబం కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అశోక్ టవర్ దగ్గర వారు ఉంటూ పని చేసుకుంటూ బ్రతుకుతున్నారు. వీరిపై బిల్డర్ లు అనేక మాటలు తిడుతూ వెళ్లిపోండి ఇక్కడి నుండి అనేసరికి ఆ మహిళకు ఒక్కసారిగా జీవితం శూన్యంగా కనిపించింది. భర్తని ఓ పసి పిల్లాడిలా చూసుకుంటూ పిల్లలని పెంచుతుంది. బిల్డర్లు ఇలా అనేసరికి ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమైంది. వారి తల్లి చనిపోతే మా పరిస్థితి ఏంది అని పిల్లలు ఉగ్గు పట్టి ఏడుస్తున్నారు. విషయం తెలుసుకున్న ఐద్వా మహిళా సంఘం వచ్చి వారిని పరామర్శించారు. వీళ్లు ఇక్కడే పని చేసుకుని జీవనం కొనసాగిస్తారు. అని వీరికి న్యాయం జరిగేలా యజమాని చూడాలని కోరారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత,జిల్లా సహాయ కార్యదర్శి వనజ, జిల్లా కమిటీ సభ్యులు మాధవి,నగర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## బిజెపి సమీక్ష సమావేశ కార్యక్రమం



ఆర్మూర్ నవంబర్:16(ప్రజాక్షేత్రం):

ఆలూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి ఆలూరు మండల అధ్యక్షులు కొత్తూరు గిరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్ హాజర య్యారు. అలాగే రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బండారి యాదగిరి,రాష్ట్ర ఎస్టీ మోర్చా సెక్రెటరీ తౌడు మహేష్,మండల మెంబర్షిప్ కన్వీనర్ ప్రళయ తేజ, మండల సెక్రెటరీ హరీష్,ఓబీసీ మండల అధ్యక్షులు మల్లయ్య, పోశెట్టి, మంగలి నరేష్,రవి కుమార్ కిషన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల దాడి.. మరో ఎనిమిది మంది అరెస్టు

హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):



లగచర్ల దాడి ఘటనలో అరెస్టులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని కొడంగల్ పోలీస్టేషన్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరికొందరి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

మాక్లూర్ నవంబర్ 16( ప్రజాక్షేత్రం )



మాక్లూర్ మండలం మాణిక్ భండార్ లో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు శనివారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంటదివెంట ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్‌లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుంది తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగు నీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను, మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని, అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు

## ఢిల్లీలో ప్రమాదకర స్థాయిలో వాయుకాలుష్యం

- ఢిల్లీలో ఆ స్థాయిలో వాయుకాలుష్యం
- 429గా నమోదైన ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్



న్యూఢిల్లీ, నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంది. శనివారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (వాయునాణ్యత సూచీ) 429గా నమోదైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడి గాలిని పీల్చేవారు రోజుకు 25 నుంచి 30 సిగరెట్లు తాగినవారితో సమానమని.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉన్నవారికి ఇది విషతుల్యమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే ఇక్కడి గాలి పీల్చేవారిలో ఆయుర్దాయం తగ్గడంతో పాటు క్యాన్సర్ సోకే ప్రమాదం పొంచిఉందని చికాగో యూనివర్సిటీ ఓ నివేదికలో వెల్లడించింది. జహంగీర్‌పురి, బవానా, వజీర్‌పూర్, రోహిణిలో వరుసగా ఏక్యూఐ స్థాయిలు 458, 455, 455, 452గా నమోదయ్యాయి. ఈ క్రమంలో కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా ఢిల్లీ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ని అమలు చేస్తున్నట్లు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ప్రకటించింది. దీని ప్రకారం తక్షణమే ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. తదుపరి నోటీసులు వచ్చే వరకు పదోతరగతి వరకు పిల్లలకు ఆన్‌లైన్ క్లాస్‌లు బోధించాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. గత రెండ్రోజులుగా ప్రతికూల వాతావరణ పరిస్థుతుల కారణంగా దాదాపు 300 విమాన సర్వీసులు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

# ఊరిస్తున్న క్యాబినెట్ విస్తరణ

- 11 నెలలైనా కొలిక్కిరాని విస్తరణ
- కర్ణాటకలో 11 రోజుల్లోనే పూర్తి మంత్రివర్గం
- వాయిదాలు దాటుతున్నా అందని ద్రాక్షే
- తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఆశావహులు



హైదరాబాద్, నవంబర్ 15, (ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఏ ఇద్దరు నేతలు కలసినా ఒకటే చర్చ. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడూ అని. ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్న అవకాశం ఎప్పటికి చేతికి అందుతుందో తెలియక ఆశావహులంతా నిట్టూరుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పోయినప్పుడల్లా పదవులు ఖరారు చేసుకుని వస్తారని, ఢిల్లీ పెద్దలు హైదరాబాద్ వస్తున్నప్పుడు బహుమతులు పట్టుకొస్తారేమో అని భావిస్తున్న నేతలు ఆ ఊసే లేకపోవడంతో ఉసూరుమంటున్నారు. విస్తరణపై ఆశలు పెట్టుకున్న నేతలు 'మేరా నామ్ కబ్ ఆయేగా' అని కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి 24 సార్లు ఢిల్లీ వెళ్లి అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. సీఎం ఢిల్లీ వెళ్లగానే ఆశావహులంతా హస్తిన పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. ఈ సారి పదవి పక్కా అని అనుచరులతో కాలర్ ఎగరేసి చెప్పుకుంటున్నారు. కానీ రేవంత్ మాత్రం ఉత్త చేతులతోనే వస్తున్నారు. టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్‌ను నియమించినప్పుడు కూడా విస్తరణ ఉంటుందని నేతలు ఆనందపడ్డారు. కానీ అధిష్ఠానం దృష్టి సారించలేదు.

### అక్కడ అలా.. ఇక్కడ ఇలా

కర్నాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తొలుత సీఎం, డిప్యూటీ సీఎంతో ప్రమాణ స్వీకారం చేయించింది. అదేరోజు 8 మంది మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకున్నది. 11 రోజుల తర్వాత క్యాబినెట్‌ను విస్తరిస్తూ 24 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం కర్నాటక క్యాబినెట్‌లో పూర్తిస్థాయిలో 34 మంది మంత్రులు ఉన్నారు. కానీ తెలంగాణలో 11 నెలలు అవుతున్నా పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పడలేదు. ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో 6 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని చాలామంది నేతలు అనుకున్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికలు ముగిసి 6 నెలలు దాటింది. విస్తరణకు మాత్రం అడుగు ముందుకు పడలేదు.

### ఇంకెన్ని ముహూర్తాలో

కాంగ్రెస్‌లో నేతలు మాత్రం ప్రతీ పండుగకు కొండంత ఆశతో పదవి కోసం ఎదురుచూస్తున్నారు. శ్రావణ మాసంలో మంత్రివర్గ విస్తరణ కచ్చితంగా ఉంటుందని ప్రచారం జరిగింది. శ్రావణం వెళ్లిపోయింది. ఆ తర్వాత దసరా కానుకగా పదవుల ప్రకటన ఉంటుందని సీఎం కార్యాలయమే లీకులు వదిలింది. దీపావళికి ముందు ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తున్నారు కాబట్టి విస్తరణపై స్పష్టత తీసుకుని వస్తారని హస్తం నేతలు ఆశలు పెట్టుకున్నారు. కొందరు నేతలైతే ప్రతిపక్షాల మీద పొలిటికల్ బాంబులు, మంత్రి పదవులతో మన మీద పూల మాలలు అనుకుంటూ తమ అనుకూల మీడియాలో తెగ ప్రచారం చేసుకున్నారు. ప్రతిపక్షాలపై బాంబులు పేలకపోగా కాంగ్రెస్ నేతల ఆశలు కూడా తుస్సుమన్నాయి.

### అసలేం జరుగుతున్నది?

నెలో రెండు నెలలో అంటే ఓకే కానీ మరీ 11 నెలలు గడుస్తున్నా మంత్రివర్గ విస్తరణ ఎందుకు జరగడం లేదా అని కాంగ్రెస్ నేతలకు కూడా అంతుపట్టడం లేదు. అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఎందుకు ఇవ్వడం లేదనే చర్చ కూడా గాంధీభవన్‌లో జోరుగా జరుగుతున్నది. విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే అధిష్ఠానం పెద్దలతో పలుసార్లు సంప్రదింపులు జరిపారు. అయినా మంత్రివర్గ విస్తరణ జరగకపోవడంపై కాంగ్రెస్‌లో తీవ్ర చర్చ జరుగుతున్నది. విస్తరణలో పేర్లపై అధిష్ఠానం ఆమోదముద్ర వేయడం లేదా లేకపోతే సీఎం, మంత్రులు, సీనియర్‌నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదా అనే చర్చ కూడా పార్టీలో నడుస్తున్నది. ఈ వ్యవహారం ఇప్పుడప్పుడే తేలేలా లేదని కొందరు నేతలు భావిస్తున్నారు. మంత్రివర్గంలో ఇప్పటికే పలు జిల్లాలకు చోటు దక్కలేదు. దీంతో పాటు కొన్ని కీలక సామాజిక వర్గాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వలేదు. ఆయా వర్గాల నేతలు మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకుంటున్నారు. కానీ అధిష్ఠానం మాత్రం చూద్దాంలే తొందరేముంది అన్న ధోరణిలో వ్యవహిస్తుండటంతో నేతల్లో నిరాశ తీవ్రమైంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ముగిసిన జైపాల్ యాదవ్ విచారణ



హైదరాబ్బాద్, నవంబర్ 16(ప్రజాక్షేత్రం):

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుర్తి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ ఏసీపీ ఎదుట విచారణకు హాజరుకావడంతో పోలీసులు 2 గంటలపాటు జైపాల్ యాదవ్ ను విచారించి అతని వాంగ్మూలం రికార్డు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తిరుపతన్న ద్వారా ఫోన్ ట్యాపింగ్ చేయించాననే ఆరోపణలతో పోలీసులు నోటీసులిచ్చారన్నారు. రెండు కుటుంబాల మధ్య విభేదాల కేసులో రెండు ఫోన్ నంబర్లు ఇచ్చానని, ఆ రెండు ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేసిన సంగతి తెలియదన్నారు. అయితే ఓ వివాదం పరిష్కారం కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న తమ సామాజిక వర్గానికి చెందినవాడు కావడంతోనే అదనపు ఎస్పీని కలిసినట్లు జెట్కపాల్ తెలిపారు. విచారణ సమయంలో పోలీసులు కొన్ని ఆధారాలు ముందు పెట్టి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా వెళ్తానని జెట్కపాల్ యాదవ్ వెల్లడించారు. ఇదే కేసులో ఇప్పటికే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు.

## రాహుల్ గాంధీ బ్యాగ్‌లో సోదాలు




ముంబై నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

మహారాష్ట్రలోని అమరావతిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బ్యాగును ఎన్నికల సంఘం అధికారులు శనివారం తనిఖీ చేశారు. రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను ఒక గ్రౌండ్‌లో శోధిస్తున్న అధికారుల బృందం, సమీపంలో కాంగ్రెస్ నాయకుడు నిలబడి ఉన్నట్లు తనిఖీ వీడియోలో కనిపిస్తోంది. బ్యాగ్ తనిఖీ కొనసాగుతుండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న గాంధీ దూరంగా వెళ్లి పార్టీ నేతలతో ముచ్చటించడం కనిపించింది. జార?ండ్‌లో కాంగ్రెస్ నాయకుడి హెలికాప్టర్‌ను గ్రౌండింగ్ చేయడంపై పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ నాయకుడి బ్యాగ్‌లో సోదాలు జరిగాయి. శివసేన (యుబిటి) నాయకుడు ఉద్ధవ్ థాకరే మొదటిసారిగా ప్రధాని మోడీ, బిజెపి నాయకులకు ఇలాంటి తనిఖీలు చేస్తారా అని ప్రశ్నిస్తూ ఒక వీడియోను పంచుకున్న తర్వాత అగ్ర రాజకీయ నాయకులకు చెందిన బ్యాగ్‌లను తనిఖీ చేయడం ఇటీవల వివాదానికి దారితీసింది. ప్రతిస్పందనగా, బిజెపి నాయకులు ఈ చర్యను సమర్థించారు. గత కొన్ని రోజులుగా, విపక్షాల సెలెక్టివ్ టార్గెటింగ్ వాదనలను ఎదుర్కోవడానికి, అమిత్ షా, దేవేంద్ర ఫడ్నవీస్, ఏకనాథ్ షిండే, అజిత్ పవార్, ఇతరులతో సహా ఎన్‌డిఎ నాయకుల బ్యాగులను ఎన్నికల సంఘం తనిఖీ చేస్తున్న వీడియోలను బిజెపి సోషల్ మీడియాలో షేర్ చేసింది. అమరావతిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి ప్రసంగాలు విపక్షాల ప్రకటనలకు అద్దం పడుతున్నాయి. అమెరికా ప్రెసిడెంట్ జో బిడెన్‌తో పోల్చుతూ మోదీ జ్ఞాపకశక్తి లోపంతో బాధపడుతున్నారని హాస్యాస్పదంగా సూచించారు. అటు మహారాష్ట్ర నవంబర్ 20న ఒకే దశ ఓటింగ్, 23న ఓట్ల లెక్కింపు జరగనుంది

## మణికొండ పుప్పాలగూడలో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ మణికొండ పరిధిలోని పుప్పాలగూడ లో శనివారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గోల్డెన్ ఓరియో అపార్ట్‌మెం ట్‌లోని మూడో అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటం తో అపార్ట్ మెంట్ వాసులు భయంతో పరుగులు పెట్టారు. శనివారం ఉదయం 3.30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటల కారణంగా అపార్ట్ మెంట్ లోని వంటగదిలో ఉన్న సిలీండర్ సైతం పేలడంతో మంటల తీవ్రత మరింత పెరిగింది. ఫ్లాట్ లోని ఐదుగురు కుటుంబ సభ్యులు బయటకు వచ్చి ప్రాణాలు దక్కించుకు న్నారు. ఈ ఘటనలో ఫ్లాట్ పూర్తిగా దగ్ధమైనట్లు తెలుస్తోంది. భారీ మొత్తంలో ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. అపార్ట్ మెంట్ లో మంటలు వ్యాపించిన వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మూడు అగ్నిమాపక శకటాలతో వారు వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేం దుకు ప్రయత్నించారు. అయితే, అపార్ట్ మెంట్ వద్ద ఫైర్ ఇంజిన్ పోవడానికి దారి లేకపోవటంతో గంటసేపు అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. నిబంధనలకు విరుద్ధంగా అపార్టు మెంట్ నిర్మాణం ఉండటంతోనే ఫైర్ ఇంజిన్లు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని స్థానికులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది తమ ప్రయత్నాలు చేసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అపార్ట్ మెంట్ లో దాచుకున్న డబ్బులు, దుస్తులు, విలువైన సామాగ్రి కాలి బూడిదయ్యాయి. పోలీసులు ఘటన స్థలంకు చేరుకొని దర్యాప్తు చేప్టటారు. ఫ్లాట్ లో షార్ట్ షర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కమిటీ రాజీనామా

హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):



మేము అనగా చంటి ముదిరాజ్ (జాతీయ ప్రధాన కార్య దర్శి), సూర స్రవంతి (రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు), మల్లం వెంకటే శం(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), గుండెల రాయుడు,(రాష్ట్ర కార్య దర్శి), సాధబోయిన రాజు(వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు), అంతటి అజయ్ కుమార్(రంగారెడ్డి జిల్లా కార్యదర్శి), దయ్యాల ప్రణయ్ కుమార్(కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్), దాదాపు గత రెండు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో కొనసాగుతున్నాను. కొన్ని అనివార్య మరియు వ్యక్తిగత కారణాల దృశ్యా మేము సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమి టీని వీడాలని నిర్ణయించుకున్నాను. మా రాజీనామా లేఖను మీకు పంపుతున్నాను. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ లో మాకు సహకరించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ గౌడ్, బొమ్మరగోని ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలు ఇక్కడే ఉండటానికి సిద్ధం..

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):



పేదల ఇళ్లను కూల్చబోమని హామీ ఇస్తే.. మూసీ ప్రక్షాళనకు తానే సహకరిస్తానని కేంద్ర బొగ్గు, గణుల శాఖమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ మూసీ నిద్ర కార్యక్రమంలో భాగంగా అంబర్ పేట తులసీరామ్ నగర్‌లో రాత్రి బస చేసేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని స్పష్టం చేశారు. సీఎం పదవి ఎవరిని వరిస్తుంది అనేది అధిష్ఠానం నిర్ణ యిస్తుందని, బీజేపీ అధిష్టానం మాటే ఫైనల్ అవుతుందని చెప్పా రు. అంతేగాక మా కార్యకర్తల్లో ఎవరికి పదవి వచ్చినా తనకు సంతోషమేనని అన్నారు. ఇక పేదల ఇళ్లను కూల్చబోమని రేవంత్ రెడ్డి హామీ ఇస్తే.. మూసీ ప్రక్షాళనకు తానుసహకరిస్తా న ని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ఆయ న విసిరిన ఛాలెంజ్‌కి కట్టుబడి ఉన్నారా చెప్పాలని, పేదల ఇళ్లు కూలగొట్టకుండా మూసీ ప్రక్షాళన చేస్తానంటే తాను 3 నెలలు అయినా మూసీ వెంట ఉండటానికి సిద్ధమేనని చెప్పారు. అంతే గాక నా ఛాలెంజ్‌ను స్వీకరిస్తే.. మూడు నెలలు మూసీ ప్రాంతం లోనే కాపురం పెడతానని కేంద్రమంత్రి సవాల్ విసిరారు.

## లగచర్ల గిరిజనులపై కుట్రపూరిత కేసులు



షాద్‌నగర్, నవంబరు 16(ప్రజాక్షేత్రం):

లగచర్ల గిరిజన రైతులను పరామర్శించడానికి లంబాడి హక్కుల పోరాట సమితి ఈనెల 20న చలో లగచర్ల కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్ మాట్లాడుతూ చలో లగచర్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భూసేకరణ, పోలీసుల దాడుల్లో గాయపడ్డవారిని పరామర్శించేందుకే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల పరిధిలోని రోటిబండ తండా, పులిచెర్లకుంట తండా, మైసమ్మగడ్డ తండా, గడ్డమీది తండా, ఈదులకుంట తండాలో తమ బృందం సభ్యులు పర్యటించి బాధితులను పరామర్శిస్తారని చెప్పారు. లగచర్ల ఘటనపై బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బీజేపీ ఎంపీ డీకే అరుణను అడ్డుకున్నా.. ఆ నేతలు స్పందించకపోవడం గమనార్హమన్నారు. తన నియోజకవర్గ పరిధిలో పర్యటించేందుకు వెళ్లుతున్న ఒక ఎంపీని పోలీసులు అడ్డగించారంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు.

## బైక్ డిక్కీలో నుంచి నగదు చోరీ



కోరుట్ల టౌన్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

అప్పుడే బ్యాంకులో నుంచి ఓ వ్యక్తి డ్రా చేసిన డబ్బులను గుర్తు తెలియని దుండగులు దొంగిలించుకు పోయిన సంఘటన కోరుట్లలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఓ వ్యక్తి బ్యాంకు నుండి డ్రా చేసిన లక్ష రూపాయలను అతడి ద్విచక్ర వాహనంలోని డిక్కీలో ఉంచి ఇతర వస్తువులు కొనుగోలు చేయడం కోసం వెళ్లాడు. అతడిని పరిశీలించిన ఇద్దరు దొంగలు డిక్కీలోని నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు తిరిగి వచ్చి చూసే సరికి డబ్బులు కనిపించక పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. రంగంలోకి దిగిన కోరుట్ల పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు.

## నల్గొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్..

- డాక్టర్, విద్యార్థులు సస్పెండ్



నల్గొండ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

తెలంగాణలో ఈ మధ్య కాలంలో ర్యాగింగ్ లు చాలా ఎక్కువ అవుతున్నా యి. నిన్న మహబూబ్ నగర్ మెడికల్ కాలేజీలో 10 మంది సీనియర్ విద్యా ర్థులు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. నల్లగొండ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినిలను ర్యాగింగ్ చేశారని ముగ్గురు వైద్య విద్యార్థులను, ఒక జూనియర్ డాక్టర్ను సస్పెండ్ చేసినట్టు తెలిసింది. అందులో రెండవ సంవత్సరం విద్యార్థిని ఒక నెల, ఇద్దరు నాలుగో సంవత్సరం విద్యార్థులను ఆరు నెలలు, ఒక జూనియర్ డాక్టర్ను మూడు నెలలు సస్పెండ్ చేసినట్లు కాలేజీ వర్గాలు పేర్కొన్నాయి. చాలా కాలంగా మెడికల్ కాలేజీలో విద్యార్థినిల పట్ల ర్యాగింగ్ జరుగుతున్నప్పటికీ కాలేజీ అధ్యాపక బృందం గుర్తించడంలో విఫలమైనట్లు సమాచారం. కొన్ని సంవత్సరాల తర్వాత నల్లగొండ జిల్లాలో ర్యాగింగ్ పేరు మొదటిసారిగా వినబడింది. ఇప్పటికైనా కాలేజీలలో ఇలాంటి వేధింపులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## తండ్రి భౌతిక కాయం వద్ద కన్నీళ్లు పెట్టుకున్న నారా రోహిత్..

- ఓదార్చిన చంద్రబాబు



హైదరాబాద్ నవంబర్ 16 (ప్రజాక్షేత్రం):

ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు సోదరుడు, నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్య కారణాలతో శనివారం మర ణిం చిన విషయం తెలిసిందే. హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ రామ్మూర్తినాయుడు మృతి చెందారు. అంత్యక్రియల కోసం ఆయన భౌతిక కాయాన్ని చిత్తూరు జిల్లాలో ని నారావారిపల్లెకు తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆసుపత్రిలోని రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని తరలించేందుకు ఆయన తనయుడు నారా రోహిత్‌తో కలిసి సీఎం చంద్రబాబునాయుడు, నందమూరి బాలకృష్ణ ఆసు పత్రికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే తండ్రి భౌతిక కాయాన్ని చూసి నారా రోహిత్ కన్నీళ్లు పెట్టుకోగా ఆయనను చంద్రబాబు ఓదార్చారు.